ప్రజాశక్తి

గురువారం 2 జనవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



పుస్తక మహోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బుక్‌ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఓ.లక్ష్మయ్య, టి.మనోహర్ నాయుడు, గౌరవాధ్యక్షులు బి.బాబ్జీ, సభ్యులు కె.విజయ కుమార్, గోళ్ల నారాయణ రావు, విశ్వేశ్వరరావు, వొర ప్రసాద్

నేటి నుంచి పుస్తకాల పండుగ

- ఐజిఎంసి స్టేడియంలో ఏర్పాట్లు
- ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- 6న పుస్తక ప్రియుల పాదయాత్ర
- 12న ముగింపు సభ

వార్త మెయిన్‌లో

దుర్గగుడి ఇన్చార్జి ఇఒగా రామచంద్ర మోహన్ బాధ్యతలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనక దుర్గమ్మ దేవస్థానం ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి (ఇఒ)గా రామచంద్ర మోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డిసెంబర్ 31న ప్రస్తుత ఇఒ కె.ఎస్.రామారావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో దుర్గగుడి ఇన్చార్జి ఇఒగా దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. రామచంద్ర మోహన్ బాధ్యతల స్వీకరణ నేపథ్యంలో ప్రస్తుత ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం రామచంద్ర మోహన్‌కు రామారావు ఇఒ బాధ్యతలు అప్పగించారు.



ఇఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామచంద్ర మోహన్, పక్కన ఉద్యోగ విరమణ చేసిన ప్రస్తుత ఇఒ రామారావు

వార్త మెయిన్‌లో




సిఎం చంద్రబాబుకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఆలయ సిబ్బంది; స్వాగతం పలుకుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



దుర్గమ్మను దర్శించుకున్న సిఎం

న్యూ ఇయర్ కిక్కు...!!


- ఫుల్‌గా తాగారు...తూగారు....
- భారీగా మద్యం విక్రయాలు
- డిసెంబర్ 31న 3.88 కోట్ల వ్యాపారం
- గతేడాదితో పోలిస్తే అమ్మకాలు లిక్కర్ 54.46 శాతం, బీరు 130.28 శాతం పెరుగుదల



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

నూతన మద్యం పాలసీ తీసుకు వచ్చిన తర్వాత మద్యం విక్రయాలు భారీగా పెరగాయి. దీనికి 2025 నూతన సంవత్సర వేడుకలు తోడవ్వడంతో మందుబాబుల్లో జోష్ మరింత పెరిగింది. 2024 డిసెంబర్ 31 తేదీన మందుబాబులు తెగతాగేశారు. కృష్ణాజిల్లాలో ఒక్కరోజులోనే 3 కోట్లా 88 లక్షల 23 వేల 658 రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. మద్యం బాబులు 4,877 కేసుల లిక్కర్, 1,466 కేసుల బీరు తాగారు. 2023 డిసెంబర్ 31వ తేదీన లిక్కర్ 3,104 కేసులు, బీరు 970 కేసుల విక్రయాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే జిల్లాలో 1,773 కేసుల లిక్కర్, 496 కేసుల బీరు విక్రయాలు పెరిగాయి. 2023 డిసెంబర్‌తో పోలిస్తే 2024 డిసెంబర్లో 54.46 శాతం లిక్కర్, 130.28 శాతం బీరు విక్రయాలు పెరిగాయి. 2023 డిసెంబర్లో 95 కోట్లా 83 లక్షల రూపాయల విలువైన 90,970 కేసుల లిక్కర్, 14,701 కేసుల బీరు విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది డిసెంబర్లో 98 కోట్లా 52 లక్షల రూపాయల విలువైన 1,40,513 కేసుల లిక్కర్, 33,853 కేసుల బీరు విక్రయాలు జరిగాయి. దీంతో ఈ ఏడాది ఏకంగా ఒక్క నెలలోనే రూ.3.12 కోట్ల మేర ఆదాయం పెరిగింది. ప్రభుత్వం మద్యం నూతన పాలసీ తీసుకు వచ్చిన తర్వాత వాటి విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు వీధుల్లోకి రావద్దని ప్రజలపై ఆంక్షలు విధించిన ప్రభుత్వం... మద్యం విక్రయాలపై మాత్రం ఆంక్షలు తొలగించింది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు దుకాణాలు, బార్లు తెరుచుకోవడానికి అవకాశం కల్పించింది. జిల్లాలో మొత్తం 123 లైసెన్స్ దుకాణాలు, 32 బార్ల యజమానులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. దీనికి తోడు లైసెన్స్ దుకాణాల పరిధిలో ప్రతి వీధిలో ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల్లో మద్యం అందుబాటులోకి వచ్చింది. గతంతో పోల్చుకుంటే బ్రాండెడ్ చీప్ లిక్కర్, బీరు అందుబాటులోకి వచ్చాయి. ధరలు తగ్గడంతో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి.

గోడౌన్లో బియ్యం మాయం కేసులో విచారణకు హాజరైన పేర్ని జయసుధ



వేడుకల వేళ..మృత్యు హేల

- రోడ్డు ప్రమాదంలో తోడల్లుళ్లు దుర్మరణం
- మహిళకు తీవ్ర గాయాలు
- బాపట్ల జిల్లాలో ఘటన
- అంతా విజయవాడ వాసులే

ప్రజాశక్తి-మార్టూరు రూరల్, బాపట్ల జిల్లా

నూతన సంవత్సర వేడుకలు ప్రతి సంవత్సరం లాగే బంధువుల మధ్య చర్చి ఆవరణలో జరుపుకుందామని ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు నాలుగు బైక్‌లపై వెళుతున్నారు. ఈ క్రమంలో ఒక బైక్ ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా ఎటువంటి సిగ్నల్ లేకుండా వీరు వెళుతున్న మార్గంలోకి రావడంతో బైక్ అదుపుతప్పి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న తోడలుళ్లు ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మార్టూరుకి సమీపంలోని

(మిగతా 2లో)



కోవిడ్‌లో విస్తృత సేవలు

వార్తలు 4లో

కామ్రేడ్ యండ్రాతి వెంకటేశ్వరరావు స్థూపం పునరుద్ధరణ

వక్ఫ్ బోర్డ్ ఉద్యోగి షఫీఉల్లా మృతికి సంతాపం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎపి వక్ఫ్ బోర్డ్ ఉద్యోగి షఫీఉల్లా గుండెపోటుతో మతి చెందడం పట్ల ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. షఫీఉల్లా మృతి వక్ఫ్ బోర్డ్ ఉద్యోగులకు విస్మయం కలిగించిందని, ఆయన మరణం వక్ఫ్ బోర్డ్‌కు తీరని లోటని అజీజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ షఫీఉల్లా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వక్ఫ్‌బోర్డ్ కార్యాలయం మంచి ఆత్మీయుని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో మతిచెందిన షఫీఉల్లా కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

శ్రామిక వర్గం లేకుంటే అభివృద్ధిలేదు

కాటూరి వెంకటేశ్వరరావుకు ఘనంగా సన్మానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కాటూరి శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వ రరావు, కొండమ్మ దంపతులను శిల్పాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. స్థానిక వహాబ్ రోడ్డులో కాటూరి శిల్పశాల వద్ద బుధవారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాటూరి దంపతులను భారీ గజమాలతో సత్కరించి నూతన వస్త్రాలు బహూకరించారు. తెనాలి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కాటూరి వెంకటేశ్వరరావు అభినందనీయులని కాటూరి శిల్పసాల సూపర్వైజర్ కరీముల్లా అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో త్రీ డి ప్రతిమలను తయారుచేయడంలో కాటూరి కుమారులు రవిచంద్ర, శ్రీ హర్ష సిద్ధహస్తులన్నారు. పనిలో మెళుకువలను సులభంగా నేర్పించే గురువులు వెంకటేశ్వరరావును సత్కరించుకోవడం తమ బాధ్యత అన్నారు. ప్రతీ ఏటా జనవరి ఒకటిన తమ కుటుంబ సభ్యులతో కాటూరి పండగగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రామికవర్గం లేకపోతే కాటూరి సంస్థ దినదినాఅభివృద్ధి చెందేది కాదని అన్నారు. ఇనుప వస్తువులతో వివిధ శిల్పాలను, ఆకతులను మలచి, ముఖ్యంగా కాటూరి ఆర్ట్ గ్యాలరి ద్వారా భారీ స్థాయిలో అంబేద్కర్ విగ్రహాల ప్రదర్శనను ఏర్పాటుచేసి అమెరికా బుక్ ఆఫ్ రికార్డ్, తెనాలి బుక్ ఆఫ్ రికార్డ్ సాధించినందుకు గర్వంగా ఉందన్నారు.

జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా జాస్తి

కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎన్‌టిఆర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా జాస్తి సత్యనారాయణ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ కార్యాలయం బుధవారం ఓ ప్రకటన వ విడుదల చేసింది. డిసెంబర్ 31న రెడ్‌క్రాస్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీకి పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జాస్తి సత్యనారాయణ చౌదరి, సభ్యులుగా డాక్టర్ వి.నారాయణరావు, కొల్లి నాగేశ్వరరావు, పి.సాయిబాబా, అట్లూరి సుమబిందు, మన్యం వెంకట జగన్నాథ్, డాక్టర్ ఇళ్ల రవి, బి.అనిల్ కుమార్, డాక్టర్ బి.శివహరి ప్రసాద్, శీతల్ జైన్ ఎన్నికయ్యారు. బుధవారం రెడ్‌క్రాస్ కార్యాలయంలో సమావేశమై జాస్తి సత్యనారాయణ చౌదరిని చైర్మన్‌గా, డా. వి.నారాయణరావును వైస్ చైర్మన్‌గా, డాక్టర్ ఇళ్ల రవిని ట్రెజరర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు రెడ్‌క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు.



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

నూతన సంవత్సర వేడుకల బందోబస్తులో

సిపి వినూత్న కార్యక్రమం

వాహనదారులకు సీటు బెల్ట్, హెల్మెట్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : నూతన సంవత్సరం-2025కి స్వాగతం పలుకుతూ ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వినూత్న కార్యక్రమం చేపట్టారు. నగరంలో న్యూ ఇయర్ బందోబస్త్ విధులు నిర్వహిస్తూ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్ వద్ద సిబ్బందితో కలిసి సిపి 'నూతన సంవత్సరం - 2025 స్వాగతం పలుకుతూ హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్‌లను అందిస్తూ సేఫ్టీ ఫస్ట్ - హెల్మెట్ మస్ట్ అనే నినాదంతో హెల్మెట్ ఆవశ్యకతను తెలిపే విధంగా





ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బంది శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలను అందించాలని కోరుకుంటూ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అందరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. సీటు బెల్ట్, హెల్మెట్ లేకపోవడంతో ఇప్పటికే చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, దీంతో వారి కుటుంబాలు చిన్నా భిన్నం అయ్యాయని గుర్తుచేశారు. ఇక నుంచి అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, తిరుమలేశ్వర రెడ్డి, కష్ణమూర్తి నాయుడు, ఎడిసిపిలు, ఎసిపిలు, సిఐలు, ఇతర అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకల వేళ.. మృత్యు హేల

(మొదటి పేజీ తరువాయి)

రాజుపాలెం - తాతపూడి గ్రామాల మధ్య జాతీయరహదారిపై బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా కథనం ప్రకారం.. విజయవాడ వాంబే కాలనీకి చెందిన కొల్లు రాంబాబు (32), పల్లపు గోపి (30) తోడల్లుళ్లు. వీరు తాపీమేస్త్రీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుటుంబాలు నూతన సంవత్సరం తొలి రోజు అద్దంకి మండలం ధర్మవరం గ్రామంలోని చర్చిలో నిర్వహించే ప్రార్థనలకు ప్రతి సంవత్సరం హాజరవుతుంటారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితమే వివాహం జరిగిన నూతన దంపతులు



రోడ్డు ప్రమాదంలో చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు

కొల్లు రాంబాబు, ఉమా, మరిది పల్లపు గోపితో కలిసి ఒక బైక్‌పైన, గోపి భార్య నాగమణి మరో బైక్‌పై తన తమ్ముడుతో కలిసి బంధువులతో ధర్మవరం వెళుతున్నారు. వీరు పల్నాడు-బాపట్ల జిల్లాల సరిహద్దు ప్రాంతమైన తాతపూడి - రాజుపాలెం గ్రామాల మధ్య ముందు వెళు తున్న లారీ సర్వీస్ రోడ్డులో ఆగడానికి ఒక్కసారిగా పక్కకు తిప్పడంతో బైక్‌ను అదుపు చేయలేక లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తోడల్లుళ్లు ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. బైక్‌పై వెనుక కూర్చున్న ఉమా తీవ్ర గాయాలకు గురై కోమాలోకి వెళ్లింది. 108 వాహన సిబ్బంది తీవ్రంగా గాయపడిన ఉమాను ముందుగా చిలకలూరిపేట ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. ఉమా పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ మాదినేని శేషగిరిరావు మతుల వద్ద ఫోన్ నెంబర్ల ఆధారంగా వీరికి ముందు బైక్‌లపై ప్రయాణిస్తున్న బంధువులకు సమాచారమివ్వడంతో వారు తిరిగి వెనక్కి వచ్చారు. వారు ఇచ్చిన సమాచారంతో మతులను గుర్తించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మతదేహాలను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



పి.గోపి



రాంబాబు

తరలివచ్చిన బంధువులు

బొల్లాపల్లి, ధర్మవరం గ్రామాలలో ఉన్న పల్లపు గోపి బంధువులు పెద్దఎత్తున స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలివచ్చారు. మృతదేహం వద్ద వారు విలపించిన తీరు ప్రతి ఒక్కరినీ కలిచివేసింది.

బాడుగ కారు రాకపోవడంతో..

ధర్మవరంలో జరిగే ప్రార్థనలకు హాజరవడానికి రాంబాబు, గోపి ముందుగా స్థానికంగా ఒక బాడుగ కారుని మాట్లాడుకున్నారు. తీరా వారు బయలుదేరే సమయానికి కారు రావడం ఆలస్యమవడంతో ఎట్లయినా ప్రార్థనలకు అందుకోవాలని నాలుగు బైక్‌లపై విజయవాడ నుండి ధర్మవరం వెళుతూ మార్టూరు వద్ద రోడ్డు ప్రమాదంలో



సభలో మాట్లాడుతున్న ఉప్పులేటి దేవీప్రసాద్

భీం కోరేగాం విజయోత్సవ సభ

పామర్రు : పామర్రు నియోజకవర్గం కురుమద్దాలి గ్రామంలో బుధవారం రాత్రి "భీం కోరేగాం' విజయోత్సవ సభ జరిగింది. ఈ సభలో అఖిల భారత మాల సంఘాల జెఎసి చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, వైస్ చైర్మన్ గుర్రం రామారావు, ఎబిఎస్ పార్టీ వ్యవస్థాపకులు పంతగాని రమేష్, పెగ్గెం ప్రసాద్, న్యాయవాది శ్రీను, కోటే రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉప్పులేటి దేవి ప్రసాద్ మాట్లాడుతూ 1818 జనవరి 1న, 207 సంవత్సరాల క్రితం దాదాపు 500 మంది మహర్ (మాల) యోధులు 28 వేల పీశ్వ సైన్యాన్ని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. ఇది ఆత్మ గౌరవ పోరాటమని పేర్కొన్నారు.

సిఎస్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్)గా బాధ్యతలు స్వీకరించిన కె విజయానంద్ కు పలువురు అభినందించారు. తెలిపారు.అమరావతి దళిత చైతన్య వేదిక, మల్కాపురం గ్రామ టిడిపి మహిళా విభాగం నాయకురాలు కూచిపూడి మరియమ్మ బుధవారం సచివాలయంలో సి ఎస్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రైతుబజారులో వ్యాపారుల ఇష్టారాజ్యం

ప్రజాశక్తి-గన్నవరం

సాధారణంగా బహిరంగ మార్కెట్లో అధిక ధరల కంటే రైతుబజార్లో రెండు రూపాయి తక్కువకు కూరగాయలు ఉంటాయని వెళ్తుంటాం. అందుకు భిన్నంగా గన్నవరం రైతుబజార్లో పరిస్థితి దర్శనమిస్తోందని జనాలు చెబుతున్నారు. కొంతమంది అధిక ధరలకు విక్రయిస్తూ జనాలను దోపిడీ చేయడంపై మండిపడుతున్నారు. అధికారులు దాడులు చేసిన వీరి తీరులో మాత్రం మార్పు రావడంలేదని వాదన ఉంది.

పేరుకే ధరల పట్టిక

బోర్డు ధర కంటే రెండు రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిమాండ్ ఉన్న కూరగాయలు, నిత్యవసర సామగ్రి అయిన ఉల్లిపాయలు, కందిపప్పును అందినకాడికి ధర నిర్ణయించి మరీ ప్రజల నుంచి లాగేస్తున్నారు. పూర్తిస్థాయి ఎస్టేట్ అధికారి స్థానికంగా లేకపోవడం కంకిపాడు నుంచి ఇన్ఛార్జ్ వేయ డంతో ఎప్పుడు వస్తారో, లేదో తెలియని దుస్థితి. షాపుల కేటాయింపుకు జరిగే లాటరీ పద్ధతిలో కూడా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



పార్కింగ్‌కు తప్పని ఇబ్బందులు

రైతు బజారులో నిర్మాణ సమయంలో సుమారు రూ. 16లక్షలతో అంతర్గత రహదారి నిర్మాణంతో పాటు ఆవర ణను చదును చేసి పార్కింగ్ సదుపాయం కల్పించాలి. అరకొర పనులతో తూతూమంత్రంగా అప్పటి పాలకులు పనులు చేయడంతో ప్రస్తుతం వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలను మార్కెట్లోకి తరలించేందుకు దుకాణదారులు, రైతుల అవస్థలు వర్ణనాతీతం. వచ్చే వినియోగదారులు కూడా ఉన్న అంతర్గత రహదారిపైనే వాహనాలను నిలుపుదల చేయడంతో రైతుబజార్లోకి వెళ్లడం పద్మ వ్యూహాన్ని దాటినంత పనవుతుందని వాపోతున్నారు. రైతుబజార్ వ్యర్థాలను తరలించేందుకు ట్రాక్టర్ వచ్చేం దుకు కూడా దారిలేని దుస్థితి ఉంది. రైతుబజార్‌లో మొత్తం 66 దుకాణాలుండగా అందులో 14 డ్వాక్రా మహిళలకు, మిగిలిన 52 దుకాణాలను స్వయం ఉపాధి, రైతులకు కేటాయించారు. దుకాణాల కేటా యింపు ప్రక్రియలో మాజీ ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరుడికి నకిలీ పేర్లతో మూడు దుకాణాలు, ఈవోకు అనుకూలంగా ఉండే ఒకరిద్దరికి రెండు చొప్పున దుకాణాలు కేటాయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు నెలవారీ అద్దెగా ఒక్కో దుకాణానికి రూ.10 వేల వరకూ వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అదేమని అడిగిన వారిపై దుకాణదారులు నిత్యం వినియోగదారులపై ఎదురుదాడి చేయడం గమనార్హం.

ఉన్నతాధికారులు చొరవ చూపాలి

క్యారెట్ మార్కెట్ ధర రూ.48 ఉండగా తాము కడిగామని బోర్డు ధర కంటే అధికంగా రూ.55లకు విక్రయిస్తున్నారు అన్నీ తెలిసినా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రైతుబజార్లో ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుందని ప్రజలు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపి రైతుబజార్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలకు కృషి చేయాలని కోరుతున్నారు.



విద్యుత్ బిల్లుల ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

పెనమలూరు: విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని తాడిగడప మున్సిపాలిటీ పోరంకి కార్మికనగర్-2 లో ప్రజలు విద్యుత్ బిల్లుల ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల మీద భారాలు వేయాలని చూస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి నేడు అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం వాటిని వేగంగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పుసులూరి లక్ష్మీనారాయణ, పాత లక్ష్మి రాంబాబు, ఉప్పాడ ఈశ్వరి, పి.సత్యనారాయణ, టి.లావణ్య, డి సింహాచలం, ఎం.కిరణ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



జడ్జికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, జెసి


ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నూతన సంవత్సర సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ఆయన బంగ్లాలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఆర్‌డిఒ కె.స్వాతి వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు.

అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-ఘంటసాల

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బుధవారం ఘంటసాల అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బలె కోటేశ్వరరావు, బలె రమేష్, గద్దె నాగేశ్వరరావు , అయినపూడి గాంధీ, దగాని వెంకటేశ్వరరావు, పాతపాటి ప్రసాద్, గంజి రఫీ, పి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు సంతోషంగా జీవించాలి : విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అభిమానుల ఆనందోత్సాహాల మధ్య శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మిత్రులకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని నియోజకవర్గం అన్ని రంగాలలో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. శ్రీనివాసును కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు నాయకులు అధికారులు పలు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శాలువాలతో శ్రీనివాసుని ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



విక్కుర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

మండలికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వరదా హరిగోపాల్, ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది బుధవారం నూతన సంవత్సర సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.





రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ మన్యం పద్మావతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఎంఎన్‌కె రహదారి నుండి హరిజనవాడ వరకు 300 మీటర్లు సీసీ రోడ్డును 19 లక్షలతో నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల: నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రజలందరికీ మంచి జరగాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. బుధవారం టిడిపి నాయకులు, ఉద్యోగులు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, నాదెల సుబ్రహ్మణ్యం, గణేష్‌రెడ్డి, నరేంద్ర, కందిమల్ల సుబ్రహ్మణ్యం, గొల్లపల్లి సురేష్, గంటా సురేష్, రామారావు, లింగమనేని రామారావు పాల్గొన్నారు.

వినూత్నంగా రంగవల్లి

ప్రజాశక్తి-కంకిపాడు: సమస్యలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కంకిపాడులో ఒక మహిళ వేసిన ముగ్గు చూపర్లను ఆకట్టుకుంటుంది. జనవరి ఒకటిన నూతన సంవత్సరం సందర్భంగా ఒక మహిళ నూతన సంవత్సరంలో సమస్యలు కూడా పరిష్కారం కావాలని కోరుకుంటూ తన ముగ్గుతో కోరింది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, పెంచిన విద్యుత్ ఛార్జింగ్ తగ్గించాలని, అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు భద్రతతో కూడిన ఉద్యోగాలు రావాలని మహిళ ముగ్గుతో వినూత్నంగా స్వాగతం పలికింది.



జాతీయస్థాయి పోటీలకు చిన్మయి

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రస్థాయిలో కడప జిల్లా కోడూరులో జరిగిన ఖురాష్ (మార్షల్ ఆర్ట్స్) గేమ్‌లో అండర్- 17 63 ప్లస్ విభాగంలో మానికొండ సత్యసాయి చిన్నమ్మాయి మొదటి స్థానం కైవసం చేసుకుని బంగారు పతకం సాధించింది. జాతీయస్థాయి పోటీలకు ఎన్నికయింది. జనవరి రెండవ తేదీ నుంచి చతీష్ గడ్ రాష్ట్రం రాయపూర్‌లో జరిగే పోటీలకు కష్ణా జిల్లా నుంచి పాల్గొంటుంది. చదువుతోపాటు క్రీడల్లో కూడా తన ప్రతిభను ప్రదర్శిస్తుంది. గన్నవరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



బాధిత కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు: అగ్ని ప్రమాద బాధ్యత బాధిత కుటుంబానికి కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూత అందించారు. గత కొద్దిరోజుల క్రితం కోడూరు మండల పరిధిలోని నక్కవాని దారి గ్రామంలో అప్లికట్ల ఆంజనేయులుకు చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా బుధవారం కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్ణాజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన గృహ ఉపకరణ వస్తువులు,తార్బల్(పట్టా) కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం, కూర కాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, సభ్యులు జొన్నా రవిశంకర్, రేపల్లే యోగ ప్రకాష్, గోనా వేణు, మోపిదేవి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న శ్రీనివాసరావు

కోవిడ్‌లో విస్తృత సేవలు

ప్రజాశక్తి - విజయవాడ

బహుముఖ రూపాల్లో సేవా కార్యక్రమాలను సిపిఎం నిర్వహిస్తోంది. ఆపదలో ఉన్న వారికి సేవ చేసేందుకు, వాటిని అందించేందుకు సిపిఎం ముందుంటోంది. వివిధ రూపాల్లో పోరాటాలు, ఆందోళనలు నిర్వహించడంతోపాటు సహాయ సహకారాలు, సేవా కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేపడుతోంది. పలు ప్రజా సంఘాలు, ట్రస్టులు, సంస్థల పర్యవేక్షణ, వారి సహాయ సహకారాలతో అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించింది. 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాల్లో ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక, ప్రజల ప్రాణాలు కాపాడాలనే లక్ష్యంగా ఎంతో సామాజిక స్పృహతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. విజయవాడ, తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో ఐసోలేషన్ సెంటర్లను ఏర్పాటు చేసిన అన్ని రకాలుగా కోవిడ్ బాధితులకు అండగా నిలిచింది. ఎంతో మంది ప్రాణాలను కాపాడి గలిగింది. కోవిడ్ కాలంలో ప్రభుత్వాలు, ఇతర రాజకీయపక్షాలు, పెద్దపెద్ద సంస్థలు ముందుకురాకపోయినా సిపిఎం శ్రేణులు... పలు ప్రజాసంఘాలకు వెన్నుదన్నుగా నిలిచి కోవిడ్ మృతులకు దహన సంస్కారాలు నిర్వహించింది. బాధిత కుటుంబాలను ఆదరించింది. వారిలో మనోధైర్యాన్ని కలిగించింది. అలాగే మహిళల స్వయం ఉపాధి కోసం విజయవాడ నగరంలో ఆరు కేంద్రాలతోపాటు ఇబ్రహీంపట్నం, జుజ్జూరు, జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాల్లో 16 సెంటర్లలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను నాలుగేళ్లుగా నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు 460 మందికి శిక్షణ ఇచ్చింది. నేటికీ ఈ కేంద్రాలు నడుస్తూనే ఉన్నాయి. 3 నుండి ఐదో తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు వేసవికాలంలో 24 ట్యూషన్ సెంటర్లు నిర్వహిస్తోంది. గత మూడేళ్లుగా ట్యూషన్ సెంటర్లు జిల్లా అంతటా నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక రంగంలో సమాజాన్ని చైతన్య పరిచేవిధంగా 2018 నుండి ప్రతి ఏటా చిన్నారుల్లో ఆటలు, పాటలు, నృత్యాలు, వ్యాసరచన తదితర కార్యక్రమాల నిర్వహణ ద్వారా వారిలో సృజన్మాకత శక్తిని పెంపొందించడానికి బాలోత్సవ్ నిర్వహిస్తోంది.





విజయవాడ, తిరువూరుల్లో ఇవి నడుస్తున్నాయి. విజయవాడలోని పలు కేంద్రాల్లో సంక్రాంతి ఆటలు పోటీలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తోంది. వేలాది మంది ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. విజయవాడ, తిరువూరుల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలతోపాటు అతి తక్కువ ఖర్చుకు మందులు కూడా ఇస్తున్నారు.

కామ్రేడ్ యండ్రాతి వెంకటేశ్వరరావు స్తూపం పునరుద్ధరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో 1960లో కష్ణాజిల్లా ఉమ్మడి కమ్యూనిస్టు మహాసభ జరిగింది. 64 ఏళ్ల తర్వాత ఈనెల 3, 4, 5 తేదీల్లో ఇక్కడే సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ జరగనుంది. మహాసభను విజయవంతం చేయడానికి స్థానిక కమిటీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పెద్దఎత్తున నడుం బిగించారు. దీనిలో భాగంగా శిధిలమై ఉన్న కామ్రేడ్ యండ్రాతి వెంకటేశ్వరరావు స్తూపాన్ని స్థానిక శాఖా సభ్యులు పల్లె ప్రజలు పునరుద్ధరిస్తున్నారు. గత కాలపు జ్ఞాపకాలను, ఉద్యమ అభివద్ధిని నెమరు వేసుకుంటున్నారు. ఉమ్మిడి కష్ణాజిల్లా డెల్టా ప్రాంతంలో అభివద్ధి చెందినా, తిరువూరు అన్నిరంగాల్లో వెనుకబడి ఉంది. ఈ నేపథ్యంలో అప్పట్లో స్వాతంత్ర్య ఉద్యమ వ్యాప్తికి కంకిపాడు మండలం ఈడుపుగల్లు నుండి సుంకర వీరభద్రరావు తిరువూరు వచ్చి ప్రజలను చైతన్య పరిచారు. ఆ తర్వాత కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అధ్యయనం చేసి కమ్యూనిస్టుగా మారారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, కీర్తిశేషులు బాపయ్య కుమారుడు రామారావు కూడా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడై వీరభద్రరావుతో కలిసి తిరువూరు ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమవ్యాప్తికి జీవితాంతం కషి చేశారు. వీరభద్రరావు స్ఫూర్తితో పాత తిరువూరులో ప్రముఖ రైతు యండ్రాతి వెంకట రామయ్య కూడా కమ్యూనిస్టు ఉద్యమం వైపు వచ్చారు. వారి పెద్ద కుమారుడైన వెంకటేశ్వరరావు తిరువూరు హైస్కూల్లో చదువుకుంటూ ఆనాటి విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్‌లో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. 1947లో ఇంగీషు మీడియంలో ఎస్ఎస్ఎల్‌సి ఉత్తీర్ణులయ్యారు. 1948లో తెలంగాణా పోరాట సమయంలో తటీలో అరెస్టు నుండి తప్పించుకున్నారు. ఉద్యోగ అవకాశాలున్నా కమ్యూనిస్టు కార్యకర్తగా తిరువూరు ప్రాంత అభివద్ధికి కషి ప్రారంభించారు. పెద్ద భూస్వామి కాంగ్రెస్ నాయకుడు కొల్లి బుచ్చయ్య చిన్న చెల్లి సీతమ్మ కుమారుడైనా, మేనమామకు వ్యతిరేకంగా ప్రజల తరుపున నిలబడి, ఆ ప్రాంత ప్రజల నాయకుడిగా అభిమానాన్ని పొందారు. తన 27వ ఏటనే తిరువూరు గ్రామ పంచాయతీ సభ్యునిగా పెద్ద మెజారిటితో విజయం సాధించారు. 30వ ఏట పంచాయతీ ఉపాధ్యక్షునిగా 1960 నుండి 1964 వరకు ప్రజలకు సేవలందించారు. 1960లో జరిగిన సిపిఐ ఉమ్మడి కష్ణాజిల్లా మహాసభ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షునిగా ఉండి మహాసభను జయప్రదంగా నిర్వహించారు. తిరువూరు రాజుపేట చెరువు పూడ్చి బస్సుస్టాండ్ నిర్మాణానికి కషి చేశారు. తిరువూరు పడమట వాగుపై ముత్తగూడెం వద్ద కట్ట నిర్మించి మల్లమ్మ చెరువు, పోతుల చెరువు, సోముకుంట, కొత్త చెరువులకు కాల్వలు తవ్వించి నీరు వచ్చేటట్లు చేశారు. కాల్వకు తన సొంత భూమిని నష్టపరిహారం తీసుకోకుండా ఇచ్చారు. పాత తిరువూరు, దళితవాడు, బిసి పేట ప్రజలకు అండగా ఉండి వారి అభివద్ధికి కషి చేశారు. తిరువూరు తాలుకాలో ప్రజలకు పోలీస్టేషన్‌లో, రెవెన్యూలో ఏ పనులున్నా అధికారులను సంప్రదించి వారి సమస్యల పరిష్కారానికి కషి చేసే వారు. ఎన్నికలు సందర్భంగా ఆయన ఇల్లే కార్యకర్తల భోజన సదుపాయలకు ఎలప్పుడూ అందుబాటులో ఉండేది. వెంకటేశ్వరరావు స్ఫూర్తితో వారి కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమానికి అండదండగా ఉంటున్నారు. గతకాలపు జ్ఞాపకాలతో పాత తిరువూరు మధిర రోడ్డు దళితవాడ ప్రాంత ప్రజలు వెంకటేశ్వరరావు స్తూపాన్ని పునరుద్ధరిస్తున్నారు. ఈనాటి రాజకీయ పరిస్థితుల్లో గత ఉద్యమాల స్ఫూర్తిని గుర్తుకు తెచ్చుకుని ఈ ప్రాంతంలో సిపిఎం ఉద్యమ వ్యాప్తికి ప్రజలు ముందుకు రావడం హర్షణీయం.


కామ్రేడ్ యండ్రాతి వెంకటేశ్వరరావు


కామ్రేడ్ యండ్రాతి వెంకటేశ్వరరావు స్థూపం


ఏపి హైకోర్టు న్యాయమూర్తి టిసిడి శేఖర్‌కు చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టిసిడి శేఖర్, బి.కృష్ణమోహన్ దంపతులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ బుధవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

వెండి బిందె వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం :

మండలంలోని పెనుగొలను శివారు మెట్టగుట్టపై విలసిల్లుతున్న శేషాచల శ్రీనివాస స్వామికి వెండి బిందెను వితరణగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ పంది వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన నాళ్ళ శ్రీనివాసరావు-సౌజన్య దంపతులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం అందజేశారు.



వస్త్రాలు పంపిణీ


వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నూతన సంవత్సరం సందర్భంగా రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో చాట్ల వెంకటేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులచే వద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. వారికి సంస్థ నిర్వాహకులు చాట్ల విజయకుమార్, చాట్ల జమలమ్మ, చీలి వీరవెంకయ్య, ఝాన్సీభాయి, బన్ను, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రస్థాయిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల ఇన్సూరెన్స్‌ను ఏర్పాటు చేసి ఐదు లక్షల వరకు అందజేస్తున్న విషయాన్ని తిరువూరు నియోజకవర్గ ఆ పార్టీ ఇన్‌ఛార్జ్ మనుబోలు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ క్రియాశీలక ఇన్సూరెన్స్‌లో భాగంగా తోటమూలకు చెందిన సాధనేని నవీన్, తన తల్లి లక్ష్మీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అందులో భాగంగా ఇన్సూరెన్స్ సొమ్మును సుమారు రూ.50 వేలు చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు చింతలపాటి వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఒట్టికుంట కృష్ణ తదితరులు ఉన్నారు.


ఇన్సూరెన్స్‌సొమ్ము అందజేస్తున్న దృశ్యం

రోడ్డుపై గుంతలు... తరచూ ప్రమాదాలు

అధ్వానంగా కొండపావులూరు-బిబిగూడెం రోడ్డు



ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని బిబి గూడెం నుండి కొండపావులూరు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. బి బి గూడెం స్మశాన వాటిక వద్ద నుంచి బైపాస్ వరకు పొలాల మధ్య ఉన్న ఈ రహదారి గోతులు పడింది. గోతుల్లో నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే రోడ్డు అడుగడుగునా గుంతలు పడి నడవటానికి కూడా వీలు లేకుండా ఉంది. ప్రధాన రహదారి జిల్లా పరిషత్ పరిధిలో ఉంది. రోడ్డు దాదాపు 2 కిలోమీటర్ల మేర ఉంది. గ్రామంలోనే దాదాపు కిలోమీటర్ మేర రోడ్డు విస్తరించి ఉంది. కొండపావులూరు నుంచి బీబీ గూడెంకు ప్రతి రోజూ లారీలు, ఆటోలు దాదాపు 170 వరకు తిరుగుతున్నాయి. రైతులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు నిత్యం రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది.

వాహనదారుల ఆందోళన

బీబీగూడెం, కొండపావులూరు, పురుషోత్తపట్నం రహదారి అధ్వానంగా ఉంది. పెద్ద గోతులు పడ్డాయి. పూర్తిగా ధ్వంసమైంది. రహదారిపై తారు మాయమై, మట్టి రోడ్డుగా మారి గుంతలు దర్శ నమిస్తున్నాయి. రోడ్డు పైకి వర్షంనీరు చేరుతుంది. వర్షం చినుకుపడితే రోడ్డు పైనే మురుగునీరు పారుతోంది. రోడ్డు గుంతల మయంగా అధ్వానంగా మారటం తో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామం మలుపు వద్ద గుంతలు తప్పించపోయి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. అసలే రోడ్డుపై గుంతలు ఉండగా దీనికి తోడు ఎగుడుదిగుడుగా స్పీడ్ బ్రేకర్లు ఉండటంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ప్రధాన రహదారిని వెంటనే నిర్మించి ప్రమాదాలు నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

రైతులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డు పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి. రోడ్డు పూర్తిగా దెబ్బతింది. జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజల సమస్యలు గుర్తించి గతంలో మరమ్మతులు చేయించారు. రోడ్డు గుంతలు పడి సమస్యగా మారినందున వెంటనే కొత్త రోడ్డు వేయాలని సిపిఎం నాయకులు కంచర్ల మద్ధి రామయ్య కోరారు.



జూదం నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు ప్రధాన మురికి కాలువ గట్టుపై కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ సిబ్బందితో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచార ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో కోడి పందాలు, పేకాట శిబిరాలు ఎక్కడ నిర్వహించటం లేదని అన్నారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిచ్చా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అయితే కోడి పందాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు పోలీసులు శిబిరాలపై దాడులకు వస్తున్నారన్న సమాచారం ముందుగానే సమాచారం రావడంతో జాగ్రత్త పడి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రతిఒక్కరూ వృద్ధులను ఆదరించాలని, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, తహసిల్దార్ కెవి శివయ్య అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి పుణ్యా చారిటీస్ వృద్ధాశ్రమంలో బుధవారం వారు వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన ప్రతి ఒక్కరికి వద్ధాప్యం తప్పదన్నారు. వృద్ధులను మనం ఆదరిస్తేనే నేటి మన పిల్లలు ఆదరిస్తారని తెలిపారు. నేటి సెల్‌ఫోన్ యుగంలో కుటుంబ సంబంధాలు నామమాత్రంగానే ఉంటున్నాయని అన్నారు. గుర్తొచ్చినప్పుడు మాత్రమే ఎలా ఉన్నారని పలకరిస్తున్నారని ఆ తర్వాత నా అని చెప్పుకోవడం తప్ప ఏమి కనిపించడం లేదన్నారు. ఈ సంస్కతికి స్వస్తి చెప్పాలంటే సెల్ ఫోన్ వాడకం తగ్గించి కుటుంబ సభ్యులతో, వద్ధులతో ఎక్కువ సమయం గడిపే విధంగా ఉండాలన్నారు. అప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలు మళ్లీ వికసిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వద్ధులను ప్రేమతో ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వద్ధులకు పుణ్య చారిటీస్ వరం లాంటిదని పేర్కొన్నారు. ఇక్కడ అందిస్తున్న సేవలు ఎనలేనివి అని కొనియాడారు. పుణ్య చారిటీస్ కార్యదర్శి జాస్తి విజయ భూషణ్ కుమార్ (బుజ్జి), రిటైర్డ్ అధ్యాపకులు గన్నే వెంకట్రావు, వీఆర్వో గోపాలరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న శివయ్య, నాగేశ్వరరావు, బుజ్జి




టిడ్కో గృహాలకు రుణమాఫీ చేయాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో బుధవారం టిడ్కో గృహాలకు రుణమాఫి చేయాలని కోరుతూ టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ ఆధ్వర్యంలో పలువురు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాముకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి టిడ్కో గృహల విషయంలో ఇచ్చి హామీ మేరకు రుణమాఫి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ నూరున్నిసా, కమిటీ సభ్యులు వి.రంగారవు, రాయల గణేష్, సింగవరపు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికులకు మేలు జరగాలి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఆటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసా ఇండస్ట్రీస్ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమక్షంలో 2025 నూతన సంవత్సర కేక్‌ను నుగలాపు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నుగలాపును సత్కరించారు. ఈ సందర్భంగా నుగలాపు మాట్లాడుతూ ఈ ఏడాది కూడా రైతులకు, కార్మికులకు శుభం కలగాలన్నారు.



సామాజిక సేవలో 'తోట'

- శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు



సేవాభావంతో సదా సమాజ సేవల్లో ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారాయన. పేదరికం, నిరక్షరాస్యత, ప్రకతి విపత్తులు, తుఫాన్లు, వరదలు, అగ్నిప్రమాదాలు ఇలా సందర్భం ఏదైనా అభాగ్యులు, నిర్భాగ్యులు, ఆదరణ కోల్పోయిన వారు, నిరాశ్రయులు, ప్రమాదాల బాధితులను ఆదుకోవటమే ఆయన లక్ష్యం. ఆయనే తోట శ్యామ్ కిశోర్‌నాయుడు. ఉన్నత విద్యావంతుడైన ఆయన ఉద్యోగపరంగా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా (గ్రూప్-1 గెజిటెడ్) పనిచేస్తున్నారు. ప్రవత్తిగా తన జీతం నుంచి తాను స్థాపించిన స్వచ్ఛంధ సేవా సంస్థ శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ ద్వారా పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిధిలో కుగ్రామమైన మోదుమూడిలో చక్రపాణి, సీతారావమ్మ దంపతులను రెండో సంతానంగా 1966 మే 16న తోట శ్యామ్ కిశోర్‌నాయుడు జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయన చదువులో ముందుండేవారు. ఎంఎ, బిఈడీ చేశారు. చదువుకునే రోజుల్లోనే తను పుట్టి పెరిగిన దివిసీమ ప్రాంతంలో తరచుగా ప్రకతివైపరీత్యాలు వస్తుండటంతో పేద పిల్లలకు చదువుకోవటానికి నగదు, దుస్తులు, పుస్తకాలు వంటివి అందజేయటం, అభాగ్యులను ఆదుకునేందుకు ముందుకు రావటాన్ని ఆదర్శంగా తీసుకున్న ఆయన తనవంతుగా సమాజానికి సేవ చేయాలని నిర్ణయించుకున్నారు.

1989లో బీఈడీ ప్రవేశపరీక్షలో రాష్ట్రస్థాయిలో రెండోస్థానంలో నిలిచారు. పట్టుదలతో శ్రమించి 1991 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. 1991లో అవనిగడ్డ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీటీసీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆయన ఉచితంగా శిక్షణ ఇచ్చారు. నేడు ఉపాధ్యాయ శిక్షణకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగా మారిన అవనిగడ్డకి నాడు ఆయన పునాది వేశారు. సుమారు 3000 వేల మంది ఆయన వద్ద శిక్షణ తీసుకుని నేడు ఉపాధ్యాయ వత్తిలో ఉన్నారు. అభాగ్యులకు ఆపన్నహస్తం1999లో అవనిగడ్డ కేంద్రంగా శ్రీరామ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటుచేశారు. నాటి నుంచి నేటి వరకూ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. చదువుకునే పిల్లలు, వితంతువులు, మహిళలు, వృద్ధులు, అగ్నిప్రమాదాల్లో నిరాశ్రయులు, తుఫాన్లు, వరదలు వచ్చిన సమయాల్లో బాధితుల ఇళ్ల వద్దకే తానే వెళ్లి రూ.5000 నుంచి రూ.10వేలు వరకూ ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేస్తుంటారు. 2001లో ఆర్యవైశ్య కాలనీ కాలనీ వద్ద మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలను ఏర్పాటుచేసి తనలోని దేశభక్తి స్ఫూర్తిని ప్రదర్శించారు. అవనిగడ్డ కమ్యూనిటీ వైద్యశాల ప్రధాన ద్వారం వద్ద మదర్‌థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటుచేయించి నాటి గవర్నర్ రామేశ్వర్‌ఠాకూర్ ద్వారా ఆవిష్కరింపజేశారు.

మహిళల స్వయం ఉపాధికి అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి తదితర మండలాల పరిధిలోని మహిళల స్వయం ఉపాధి నిమిత్తం వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణా తరగతులు ఏర్పాటు చేయిస్తున్నారు. హెచ్‌ఐవి బాధితులకు పౌష్టికాహారంహెచ్‌ఐవి ఎయిడ్స్ బాధితులను ఆదరించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలను శ్యామ్ కిశోర్‌నాయుడు అందజేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అందేలా... నదీ, సముద్రతీరంతోపాటుగా అక్కడక్కడా కాలువల వెంబడిఉంటున్న ఎస్‌టి వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా కషి చేస్తున్నారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం సొసైటీ కార్యాలయంలో ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు.

కుల, మతాలకు అతీతంగా ఆలయాలు, మసీదులు, చర్చిలు నిర్మాణానికీ ఆర్థిక సహాయం చేయడం, పిల్లలకు పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం, ముస్లిం యువతుల పెళ్లికి ఆర్థిక సహాయం, చర్చిలలో క్రైస్తవ సోదరులకు దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు. ఏటేటా సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగల సమయంలో యువతకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. సామాజిక సేవల్లోనూ పునీతం స్వచ్ఛభారత్-సుందర అవనిగడ్డ పేరుతో పారిశుధ్యం మెరుగుదల, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు కషిచేస్తున్నారు. గ్రామాల్లో మంచినీటి బోరుపంపుల ఏర్పాటు, బావులు తవ్వించటం, లంకమ్మమాన్యం, రాజశేఖరపురంలో పైపులైన్ ఏర్పాటుచేయించటం, వేసవి చలివేంద్రాల ఏర్పాటు, వివిధ పండగలు, జాతర్ల సమయాల్లో యాత్రికులకు పులిహెూర, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ వంటివి చేస్తున్నారు.

పేదలకు సేవచేయటమే లక్ష్యం
తోట శ్యామ్‌కిశోర్‌నాయుడు, శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు

చేతనైన సాయం చేస్తూనే ఉంటా. సమాజంలో ఇంకా కనీస అవసరాలు తీరని వారెందరో ఉన్నారు. నాకున్న దాంట్లో ఎంతోకొంత పేదలకు సేవచేయటమే లక్ష్యం. వృద్ధాశ్రమం ఏర్పాటుచేస్తా. పేదలకు విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి సేవలు అందించేందుకు నా వంతుగా కషిచేస్తా.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలు కార్యాలయాల్లో, పలు ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. స్వీట్లు పంచుకున్నారు.

ప్రజాశక్తి - నందిగామ : ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెన్నులు పుస్తకాలతో ఎంఎల్‌ఎకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం తెలుగుదేశం కూటమి ప్రభుత్వ నాయకులు ఆధ్వర్యంలో పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలుచోట్ల భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు నాయకులు తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెక్కళపు శ్రీనివాసరావు (బాబా శ్రీను) జిల్లా నాయకులు రాయల సుబ్బారావు తెల్లదేవరపల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతులు రాయల వేణు ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుమోలు శివ బాజీ వైభవ్ పాల్గొన్నారు. **కంచికచర్ల :** స్థానిక గూరామ పంచాయితీ కార్యాలయంలో సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సమక్షంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత నూతన సంవత్సర కేక్ కటింగ్ చేసి, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు కేక్ కట్ చేశారు. నందిగామ రూరల్ సిఐ డి.చవాన్‌ను సర్కిల్ పరిధిలోని సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యువకులు బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. **మైలవరం :** 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత కేరింతలు కొడుతూ బాణాసంచా కాలుస్తూ ఉత్సాహంగా రహదారులపై తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు రంగులతో వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించాయి. **జగ్గయ్యపేట :** ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తాతయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నివాసానికి వెళ్లి రఘురామ్‌కి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాసంలో ఉదయభానుకు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, పూల బొకేలు, శాలువాలు, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. **రెడ్డిగూడెం :** అన్ని గ్రామాల్లో యువకులు ఉత్సాహంగా కేక్ కట్ చేసి, డిజె సౌండ్ సిస్టమ్‌లతో డాన్స్‌లతో ఆనందంగా నాట్యాలు చేశారు. మండల కేంద్రంలో నక్కలగూడెం ప్రాంతంలో తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) ద్వారా అన్నదానం నిర్వ హించారు. అన్ని చర్చీల్లో వేడుకలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సిఎస్‌ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి ఛైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి మరియు వైఎస్‌ఆర్‌సిపి సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో తెలుగు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రపంచ దేశాలలో శాంతి, సమాధానం ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, నాయకులు, అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపిపి పాలడుగు జ్యోత్స్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రార్థించాలని కోరారు. నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. జూపూడి సర్పంచ్ కాకి దేవమాత, తుమ్మలపాలెం సర్పంచ్ వెంకటరమణ, వైస్ ఎంపిపి బండి నాగమణి, పాలడుగు దుర్గాప్రసాద్, మూలపాడు టిడిపి నాయకులు గరికిపాటి శివ, పటాన్ నాగులు, గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పెద్దలు పాల్గొన్నారు. అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.


విస్సన్నపేటలో స్వీటు తినిపిస్తున్న ఎంఎల్‌ఎ కొలికపూడి

సంక్రాంతి ఆటల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్య మండలి సంయుక్తా ధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామంలో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల కరపత్రాలను మంగళవారం రాత్రి ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి గ్రామయువత పేకాట, జూదం వంటి వాటి వైపునకు వెళ్లకుండా క్రికెట్, షటిల్, చెస్, క్యారమ్స్, వ్యాసరచన, కబడ్డీ, ముగ్గులు, రన్నింగ్, సైకిల్ స్లో, మోకులాగుడు, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 14వ తేదీ రాత్రి ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం 2025 నూతన సంవత్సరం సందర్భంగా ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, జే వెంకటరావు, షేక్ బడే మియా, షేక్ మేరా సాహెబ్, దంతాల వెంకటేశ్వర్లు, కోటా రవికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న సీతారామారావు

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక వార్షిక సమావేశం స్థానిక క్రాంతి హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి సీతారామారావు, జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామారావు మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. శాస్త్రవేత్తల జీవితాలను వారి అనుభవాలను విద్యార్థులు తెలుసుకొని విశ్లేషణ చేయాలన్నారు. వెనిగళ్ళ మురళీమోహన్ మాట్లాడుతూ సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేయడం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జెవివి కృషి చేస్తుందన్నారు. శాస్త్రీయ అవగాహన పెరగడానికి చెట్టుకి సైన్స్ సంబరాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని పెట్ల కామేశ్వరరావు తెలిపారు. మండలంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల్లో 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. అనంతరం కొండపల్లి జెవివి ప్రధాన కార్యదర్శి ఎస్కే సర్దార్ సాహెబ్ కార్యదర్శిని వేదిక ప్రవేశ పెట్టారు. 2024లో జెవివి కొండపల్లి పట్టణ శాఖ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చ నిర్వహించారు. కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ, జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్, జెవివి కొండపల్లి శాఖ ఉపాధ్యక్షులు ఎస్.మస్తాన్ వలీ, కొండపల్లి జెవివి అధ్యక్షులు ఎస్.నాగరాజు, జెవివి కోశాధికారి చేతన్ మురళి, సిహెచ్ కృష్ణ పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) ఉపాధ్యాయులుగా పనిచేసి మంగళవారం ఉద్యోగ విరమణ చేస్తున్న జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పాకాలపాటి కనకరాజు అభినందన సన్మాన సభలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


విజయవాడలో ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి కొలుసు పార్థసారధి

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) 2025 మీడియా డైరీని బుధవారం బందరురోడ్లో గల క్యాంపు కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు. అందరికీ ఉపయోగకరమైన సమాచారంతో క్రమం తప్పకుండా మీడియా డైరీని తీసుకొస్తున్నందుకు ఫెడరేషన్‌కు అభినందనలు తెలిపారు. తొలుత ఫెడరేషన్ నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కొండబాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాధన్, జిల్లా నాయకులు చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

డైరీ, కేలండర్ ఆవిష్కరణలు

తిరువూరు : శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రఖ్యాతి చెందిన శాస్త్ర వేత్తలతో జనవిజ్ఞాన వేదిక (జెవివి) రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.హరికృష్ణ, కె.పాపారావు, తిరువూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుధాకర్, డి.సుదర్శన్, ఎస్.డి.సుభాని, పి.శోభన్ బాబు, సైదులు, సురేష్, పి.వి.శరత్ బాబు, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) డైరీ, క్యాలెండర్, రాష్ట్ర మహాసభల కరపత్రాలను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ముత్తయ్య, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.ప్రమీల, పి.నాగేశ్వరరావు, నాయకులు ఎం.శ్రీనివాస్, అర్.వినయ్ కు మార్, ఎం.రాంబాబు, ఎం.సుధాకర్, ఎస్.కె.బాజీ, ఏసుపాదం, ఇవి.భరత కుమారి, ఎస్.ఉషారాణి, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రూపొందించిన డైరీలను, నూతన సంవత్సర వాల్ కేలండర్లు స్టిక్కర్లను విసన్నపేట ఎంపీడీవో చినరాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంఈఓ2 సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చినరాట్నాలు యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయులకు విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ విస్సన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు సి హెచ్ చంటిబాబు ఏ మురళి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి సి హెచ్ వి సూర్యనారాయణ జిల్లా కౌన్సిలర్ పి రామకష్ణారెడ్డి ఏలూరు జిల్లా కార్యదర్శి పీ వీరకోటి వి వెంకటేశ్వరరావు కే రంగ వి.రవి, డి.రాంబాబు ఆర్ శ్రీనివాసరావు, కె.శంకర్రావు, ఇ.నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ రెడ్డి, ఎ.శ్రీనివాసరావు, బి.ఆదాం, ఆనంద్ మోహన్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరులో కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కత్తితో దాడి : ఒకరికి తీవ్ర గాయాలు


ప్రజాశక్తి - మైలవరం : చికెన్ కొట్టే కత్తితో దాడి చేయడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో బుధవారం సాయంత్రం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం మైలవరం డౌన్ సెంటర్‌కు చెందిన మహమ్మద్ ఇషాన్ (32) ఎసి మెకానిక్‌గా కొంతకాలం పనిచేశాడు. స్థానికంగా ఉన్న బిర్యాని షాప్‌లో మరి కొంతకాలం పనిచేశాడు. మైలవరానికి చెందిన షేక్ సుభాని (30) నూజివీడు రోడ్‌లోని పండు బిర్యాని సెంటర్లో పనిచేస్తున్నాడు. వీరిద్దరికి మూడు రోజులుగా గొడవ పడుతూనే ఉన్నారు. బుధవారం సాయంత్రం ఇషాన్ నూజివీడు రోడ్‌లోని చికెన్ సెంటర్ వద్ద నుంచోని ఉన్నాడు. అది గమనించిన షేక్ సుభాని గఫార్ చికెన్ షాప్ వద్ద చికెన్ కొడుతున్న వ్యక్తి నుంచి కత్తిని లాక్కొని ఇషాన్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో ఇషాన్‌కు మెడ, వీపు, చేతిపై తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని స్థానికులు మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం విజయవాడ తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


చికిత్స పొందుతున్న యువకుడు

నూతన సంవత్సర వేడుకలు


బందరులో...


గుడివాడలో...


అవనిగడ్డలో...

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నూతన సంవత్సర వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ ఏడాది సంతోషంగా జరగాలని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, ఆర్డీవో స్వాతి, బందరు డీఎస్పీ ఎండీ అబ్దుల్ సుభాన్, బందరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, కెడిసిసి సీఈవో శ్యాం మనోహర్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **గుడివాడ:** గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వంద కిలోల కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కొత్త సంవత్సరములో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత గజమాలతో వెనిగండ్లని సత్కరించారు. పలువురు పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మంగళవారం అర్ధరాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరేజమ్మ ఆర్‌సిఎం-2 దేవాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజు, శ్రీకాంత్‌లు, తోట మరియదాసు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికి శుభం కలగాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. టిడిపి కుటుంబ సభ్యులకు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవ సంస్థలకు అయన శుభాకాంక్షలు తెలిపారు. **గుడ్లవల్లేరు**: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో ఎస్సై సత్యనారాయణ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మెండు సాంబశివరావు, వి.నాగరాజు, సాగర్, నాగమల్లేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో టి విజయసారథి, కవుతరం పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. **గన్నవరం:** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గన్నవరం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిజిస్టార్ ప్రసాద్‌ను దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు తోట వెంకయ్య, కార్యదర్శి కెవిఆర్ కిషోర్, సంఘ నాయకులు చిట్టినేని వెంకట్రావు తదితరులు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. కేక్ కట్ చేయించారు. **చల్లపల్లి:** నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్‌లను అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని చల్లపల్లి సర్కిల్ పోలీస్ అధికారులు డీఎస్పీ మురలీధర్‌తో కలిసి అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు యువకుమార్, ఈశ్వరరావులు, ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, ప్రతాప్ రెడ్డి, చాణక్య, కలిదిండి రాజేష్, సిబ్బంది బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. **ఘంటసాల:** క్రీస్తు చూపించిన ప్రేమ మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని ఘంటసాల మండల తహశీల్దార్ బి.విజయప్రసాద్ తెలిపారు. ఘంటసాల గ్రామంలోని పర్ణశాల ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండల తహసీల్దార్ బి.విజయప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం బైబిల్ క్విజ్ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు, పెద్దలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కోలా దానియేలు, కోలా కృపావరం, రాజు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో నియోజకవర్గ నలుమూలాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలి వెంకట్‌రామ్, నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విని కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బ గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, గుడివాక శేషుబాబు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఎంపీటీసీ బొప్పన భాను, బండే రాఘవ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబును పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతి దేవి, సర్పంచ్ గోరుముచ్చు ఉమా పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో ఎన్నారై పారిశ్రామిక వేత్త బొబ్బా గోవర్ధన్ నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.


గుడ్లవల్లేరులో...


ఘంటసాలలో...


గన్నవరంలో...



రోడ్డుపై మురుగుతో ఇబ్బందులు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం పురుషోత్తపట్నం శివారులో ప్రధాన రహదారిపై మురుగు చేరడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇళ్లలోని మురుగంత రోడ్డుపైకి ప్రవహిస్తోంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని నివాసితులు చెప్తున్నారు. ఇళ్లలోని మురుగు కాలువలోకి వచ్చి అక్కడ నుంచి కిందకు వెళ్లే మార్గము లేక రోడ్డుపై చెరువులా మారిపోతుంది. తీవ్ర దుర్గంధం వస్తుందని చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.


కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నూతన సంవత్సర 2025 క్యాలెండర్ బుధవారం స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆవిష్కరించారు దానితోపాటు శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో జనవరి 10 ముక్కోటి ఏకాదశి సందర్భంగా కరపత్రం ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక సిపిఎం కార్యాలయంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం కరపత్రాన్ని బుధవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు దాటినా రాష్ట్రం అభివృద్ధికి బాటలు వేయని పరిస్థితి నేటికీ నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా అధికార ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇవ్వడం శోచనీయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కదులుతున్న సందర్భాలలో మతతత్వ శక్తులు రాష్ట్రం అభివృద్ధి కాకుండా ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. గడప లోపల మతం గడప దాటితే భారతీయులం అనే సోదర భావంతో అందరూ కలిసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ కొండ, పి ప్రభుదాస్, ఎం విజయ్ కుమార్, రజాక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫార్మసీ విద్యార్థిని మృతి బాధాకరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఫార్మసీ కళాశాల విద్యార్థిని గండీ షర్మిల అనారోగ్యంతో మృతిచెందటం బాధాకరమని కెయు రెక్టార్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మసీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని గండి షర్మిల అనారోగ్యంతో హఠాన్మరణం చెందడంతో ఆమె చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై కే సుందర కృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు డా ఎన్ ఉష పాల్గొన్నారు.



వికాస ఆధ్వర్యంలో కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఉద్యోగ సంఘం వికాస ఆధ్వర్యంలో క్యాలెండర్ ను బుధవారం ఇంచార్జ్ విసి ఆచార్య కే గంగాధరరావు ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కె. రత్నశీలమణి, ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ వర్సిటీలో అధ్యాపకులు ఉద్యోగులు పరిశోధకులు విద్యార్థులు ఒక కుటుంబంలో ఉంటూ వర్సిటీ అభివృద్ధికి బాటలు వేయటం ఆనందంగా ఉందన్నారు. స్నేహపూర్వకంగా సోదర భావంతో ఒకరికొకరు తోడ్పాటు అందించుకుంటూ వర్సిటీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై పొందన్నారు ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస అధ్యక్షుడు నేలకు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు డి. ప్రకాష్ బాబు, సంయుక్త కార్యదర్శులు నేలపాటి నాగేశ్వరరావు, వెంకటేష్, కోశాధికారి కే. యేసయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి సబ్ ట్రెజరీ కార్యాలయంలో బుధవారం సబ్ ట్రెజరీ అధికారులు ఏ శ్యాంబాబు, బి శేషసాయిలను ఏపీ పెన్షనర్ అసోసియేషన్, మంగళగిరి శాఖ నాయకులు కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన ఆంగ్ల సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీవో శ్యామ్ బాబు మాట్లాడుతూ నేటి నుంచి పెన్షనర్స్ నుండి లైఫ్ సర్టిఫికెట్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షనర్స్ జీవన ప్రమాణ యాప్ ద్వారా ట్రెజరీలో నమోదు చేసుకోవా లన్నారు. అసోసియేషన్ నాయకులు కూడా పెన్షనర్స్ కు సమాచారం తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీ గోపిరెడ్డి, పీ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు బాపనపల్లి వీరాంజ నేయులు, కోశాధికారి పీ కుమారస్వామి, అసోసియేషన్ ప్రతినిధులు అందే కనకలింగేశ్వరరావు, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేటెడ్ అధ్యక్షులు బాపనపల్లి వీరాంజనేయులు నూతన సంవత్సరం సందర్భంగా పెన్షనర్స్ కు స్వీట్స్, పెన్నులు పంపిణీ చేశారు.

లయ రియల్ ఎస్టేట్ అధినేత వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని గుండి మెడ గ్రామానికి చెందిన ప్రసన్న లయ రియల్ ఎస్టేట్స్ అధినేత చొప్పర బుల్లిబాబు గ్రామంలోని అన్ని ప్రార్థన మందిరాలకు, చర్చిలకు మంగళవారం రాత్రి న్యూ ఇయర్ సందర్భంగా కేక్ లను, జ్యూట్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ పాస్టర్లు, సేవకులు బుల్లి బాబుకు ఆశీర్వాదం పలికారు.



ఆహ్వాన పత్రిక, కరపత్రాలు ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరరావు, తదితరులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ

ఆహ్వాన పత్రిక, కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కాకినాడలో ఈ నెల 5,6,7,8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి కె.యస్.లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కెఎస్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ తెలుగు నాట ఒక చారిత్రక అవసరం కోసం 1974, ఆగస్టు 10 న ఆవిర్భవించిన యుటిఎఫ్ యుటిఎఫ్ విద్యారంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమం తద్వారా సమాజాభివృద్ధికి కృషి చేస్తూ 50 సంవత్సరాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విస్తరిస్తూ రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా ఉందన్నారు. పూర్వ గ్రాడ్యుయేట్ ఎంఎల్సి బొడ్డు నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య మాట్లాడుతూ కాకినాడలో ఈ నెల 5,6,7,8 నాలుగు రోజుల్లో మొదటి రోజు ప్రారంభ సభ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేసి ప్రారంభసభలో మాట్లాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, పూర్వ రాష్ట్ర కోశాధికారి, కె.సంజీవరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య సహాధ్యక్షురాలు పీ.లీల, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణ కమిటీ సభ్యులు ఎ.గోపాలకష్ణ, కె.భగీరథి, జిల్లా కార్యదర్శులు డి.హరిప్రసాద్, బి.రెడ్ స్టార్ ఎం.లింగారెడ్డి, సిటీ నాయకులు కె.మల్లికార్జు రెడ్డి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరం గ్రామానికి చెందిన దబ్బేర రాంబాబు కుమారుడు నరేంద్ర ఎంబిబిఎస్ చదువుతున్నాడు. నరేంద్ర చదువులో మంచి మార్కులతో రాణిస్తూ పేదరికం కారణంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం రూ.10 వేలు, వాకర్స్ అసోసియేషన్ సంఘం వారు రూ.5 వేలను నరేంద్ర రెండో సంవత్సరం ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని తండ్రి రాంబాబుకు బుధవారం అందజేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి మైలవరానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం, వాకర్స్ అసోసియేషన్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి

విజయ భేరి కన్‌స్ట్రక్షన్ అధినేత రౌతు లీలాధర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన మేరకు ప్రతి ఒక్కరు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని విజయభేరి కనస్ట్రక్షన్ అధినేత రౌతు లీలాధర్ కుమార్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో బుధవారం 309 మంది వితంతువులకు, 41 మంది అనాథ పిల్లలకు నూతన వస్త్రాలు ఆర్థిక సాయం అందజేశారు. నల్లమోతు విజయరావు (చంటి) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుక రోజున పేదలకు క్రీస్తు సంఘం పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జి.సత్యనారాయణ ఎం.రాఘవ సిహెచ్.కృష్ణ, ఎం.నాగరాజు, ఎన్.ప్రసాద్, నల్లమోతు సువర్ణ ప్రసాద్, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు ఎపి ఎన్‌జిఒ నేతల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జిఒ నూతన నాయకత్వంలో ఎపి ఎన్‌జిఒ నేతలు బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు .. పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని.. 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్లు, ..ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని, ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలని కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగస్తులందరినీ పాత పెన్షన్ విధానానికి తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఏపీజెఎసి ఛైర్మన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, ఎన్.జీ.ఓ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యా సాగర్ ...యూటీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు సీహెచ్.మంజుల, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఏపీ పీటీడీ (ఎన్ఎంయు) అధ్యక్షులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిఎంకు శుభాకాంక్షలు తెలిపి సమస్యలను వివరిస్తున్న విద్యాసాగర్, తదితరులు

నేటి నుండి నాటిక పోటీలు

అజో-విభ-కందాళం ఫౌండేషన్, జెఎస్‌వి నేతల వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ, తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ : నానాటికీ అంతరించిపోతున్న భాషలను కాపాడటంతో పాటు భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడటమే లక్ష్యంగా ఈ నెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకూ అజో-విభ-కందాళం ఫౌండేషన్, జాషువా సంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో నాటికల పోటీలు, సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదానం కార్యక్రమాలను ఏర్పాటు చేశామని అజో-విభ-కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ) చెప్పారు. విజయవాడ గవర్నరుపేటలోని బాలోత్సవ భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అజో-విభ-కందాళం ఫౌండేషన్ 1993లో ఏర్పాటైందన్నారు. నాటి నుంచి నేటి వరకూ అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తోందన్నారు. 32 సంవత్సరాలుగా 'ప్రతిభా మూర్తి జీవితకాల సాధన సత్కారోత్స వాలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో నిర్వహిస్తున్నామన్నారు. 2003 నుంచి సంస్కృతాంధ్ర భాషల్లో కృషిచేసిన వారికి 'విశిష్ట సాహితీ మూర్తి జీవిత కాల సాధన పురస్కారం', 'సరిలేరు నీకెవ్వరు' విశిష్ట పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. విశిష్ట పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున నగదు బహుమతులు సైతం అందజేస్తున్నామన్నారు. విశేష సేవలందించిన వారికి 2001 నుంచి 'రంగస్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారం' అందజేస్తున్నా మన్నారు. ఈ పురస్కారానికి రంగస్థల నటులు, దర్శకులు, నాటక రచయితలు, సంగీత కళాకారులను ఎంపికచేస్తున్నా మన్నారు. 3న రంగ స్థల సేవా మూర్తి జీవితకాల సాధన పురస్కారం-2ను ఏటేటా ముగ్గురికి నాటక రంగ కళాకారులకే రూ.10వేలు చొప్పున నగదు బహుమతి కూడా ఇస్తున్నామన్నారు. 4న పెనుగొండ లక్ష్మీనారాయణకు విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కారం, రూ.50 వేలు నగదు బహుమతి, 5న ఆచార్య తంగిరాల వెంకట సుబ్బా రావుకు ప్రతిభా మూర్తి పురస్కారం, రూ.లక్ష నగదు బహుమతిని అందజేస్తామని వివరించారు. అజో-విభ-కందాళం ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.వి.రామానుజా చార్యులు, జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు మాట్లాడుతూ తమ సంస్థతో కలిసి విజయవాడలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించటం ఆనందదాయకమన్నారు. తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం, సాంస్కృతిక రంగానికి మూడు దశాబ్ధాలుగా సేవలందిస్తున్న అప్పాజోస్యుల సత్య నారాయణ, ఆచార్య డిఎస్ఎన్ మూర్తిలను గురువారం ఉదయం 11 గంటలకు బాలోత్సవ భవనంలో తెలుగు డ్రామా యూనిట్, కళా విపంచి సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిస్తున్నామన్నారు. రంగస్థల ప్రముఖులు, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు రాజధాని కేంద్రమైన విజయవాడలో ఇంత పెద్దఎత్తున సాంస్కృతిక ఉత్సవాలు ఏర్పాటు చేయటం ఎంతైనా అభినందనీయ మన్నారు. ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి.రంగా రెడ్డి, ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషలు, సాంస్కృతిక వైభవాలను కాపాడటానికి అజో-విభొ-కందాళం ఫౌండేషన్, జాషువా సంస్కృతిక వేదికలు కృషిచేస్తున్నాయన్నారు.

ముంచిన కల్తీ విత్తనాలు

ఎకరాకు 30 క్వింటాల వరకు దిగుబడి వస్తుందని నమ్మించిన కంపెనీ ప్రతినిధులు



సరిగా మొలకలు రాని పంటను పరిశీలిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - వీరులపాడు : మొక్కజొన్న విత్తన కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి అప్పుల ఊబిలో కూరుకుపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. 40 శాతం కూడా మొలక రాకపోవడంతో జరిగిన నష్టానికి ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే...

వీరులపాడు మండలం దొడ్డ దేవరపాడు గ్రామానికి చెందిన సరిమల్ల చిట్టిబాబు, తోట రంగారావు, వెంకటరావు 15 ఎకరాల మొక్కజొన్న సాగు ఈ ఏడాది చేపట్టారు. డిసెంబర్‌లో లెమగ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు తమ గ్రామం వచ్చి ఎకరాకు 30 క్వింటాలు దిగుబడి వస్తుందని మొక్కజొన్న విత్తనాలు నాటుకోవాలని సూచించారు. పెట్టుబడి సాయంగా కంపెనీ తరఫున రెండు దఫాలుగా రూ.30వేలు ఎకరాకు ఇస్తామని, పంట చేతికి వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం పోను మిగిలిన నగదు తమ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారన్నారు. పురుగుమందుల వరకు సుమారు ఎకరాకు 3వేల వరకు ఉచితంగా ఇస్తామని తమకు వారు హామీ ఇచ్చారన్నారు. డిసెంబర్ మొదటి వారంలో కంపెనీ ప్రతినిధుల సమక్షంలోనే మొక్కజొన్న విత్తనాలను నాటు నాటించారు. మొలక కేవలం 30 శాతం నుంచి 40 శాతం వరకే రావడంతో సమాచారాన్ని కంపెనీ ప్రతినిధులకు తెలియపరిచినప్పటికీ తమకు సంబంధం లేదని తమకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు. తమకు సొంత భూములు లేవని ఎకరాకు రూ.15 వేలకు కౌలుకు తీసుకొని సాగు చేశామని కౌలుతో కలిపి సుమారు రూ.30 వేల వరకు ఖర్చుయిందని రైతులు పేర్కొంటున్నారు. కంపెనీ ప్రతినిధుల మాటలను నమ్మి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయామని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని ఆ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



కంపెనీ నుంచి కొనుగోలు చేసిన విత్తనాలు

పంటను పరిశీలించిన కౌలురైతు సంఘం నాయకులు

కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి మొక్కజొన్న పంట సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన సరిమల్ల చిట్టిబాబు, రంగారావు వెంకట్రావును కౌలు రైతు సంఘం నాయకులు పరామర్శించారు. అనంతరం వారు సాగు మొక్కజొన్న పంటను పరిశీలించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నకిలీ విత్తనాలు అందజేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రైతులను ఆదుకోవాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం ఆదుకోవాలి : సరిమల్ల చిట్టిబాబు, మొక్కజొన్న రైతు

ప్రతినిధుల మాటలు నమ్మి నేను ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాను. ఎకరాకు 30 శాతం నుంచి 40 శాతం వరకే మొలక వచ్చింది. పెట్టుబడి వచ్చే అవకాశం కూడా లేదు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.



యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పల్లె కంటి బాబు, కౌలు రైతు సంఘం నాయకుడు,

అధిక దిగుబడి వస్తుందని రైతులను నమ్మించి మోసగించిన కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. బాధిత రైతులకు కంపెనీ నష్టపరిహారం చెల్లించాలి.